క్లుప్తంగా

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

మర్రిపాడు: కంపసముద్రం సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం నుంచి మూడ్రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి ఆదివారం తెలిపారు. చివరి రోజు మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఆత్మకూరు: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు మూలి వెంగయ్య, గంటా లక్ష్మీపతి, కృష్ణమోహన్, చేవూరు రామకృష్ణారెడ్డి, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



ఆత్మకూరు: పట్టణంలోని జ్యోతినగర్‌లో అంబేడ్కర్ ఇండియా మిషన్ ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎం డివిజన్ కన్వీనర్ పట్టెడ మురళీ మాట్లాడుతూ ఏఐఎం వ్యవస్థాపకుడు పీవీ సునీల్‌కుమార్ డీజీపీగా బాధ్యతలు చేపట్టబోతున్న క్రమంలో శౌర్య దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు వివరించారు. ఏఐఎం కార్యవర్గ సభ్యుడు కే సురేష్, పెంచలస్వామి, యానాదయ్య, మల్లికార్జున, కొండయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కళల్లో ప్రావీణ్యం సాధించాలి



ఆత్మకూరు: చిన్నారులు కళల్లో ప్రావీణ్యం సాధించాలని శృంగేరి శారదా పీఠం ఆస్థాన జ్యోతిష్య పండితురాలు జే ప్రవంతి అన్నారు. పట్టణంలోని నారాయణరావుపేటలోని శ్రీభారతి సంగీత నృత్యా విద్యాలయంలో ఇటీవల నిర్వహించిన సంగీత, నృత్య పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీభారతి సంగీత నృత్యా విద్యాలయం నిర్వాహకులు వెనుకబడిన ఆత్మకూరు ప్రాంతంలోని చిన్నారులకు సంగీత, నృత్య కళల్లో శిక్షణ ఇచ్చి, వారిని జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేలా చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు కే అపర్ణ, శిక్షకురాలు ఉమామహేశ్వరి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ



ఆత్మకూరురూరల్: బోయలచిరివెళ్లలోని చర్చి వద్ద పేద మహిళలకు అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. దాతల సహకారంతో ఏటా నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు జే జయలక్ష్మి, దాతలు ఫ్రాన్సిస్, చర్చి ఫాదర్ రాయప్ప, ఏఎన్‌ఎంలు రమణమ్మ, ఎం జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేట దర్గాలో భక్తుల సందడి



అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ నాయబ్ రసూల్ దర్గాలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా దర్గాను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దర్గా పీఠాధిపతి హఫీజ్‌పాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.

అర్హులందరికీ పింఛన్లు

- ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి



దుత్తలూరు: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి

ఉదయగిరి: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పింఛన్లు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత ఎస్ శాంతికుమారితో కలిసి ఎమ్మెల్యే మేకపాటి పాల్గొని ఉదయగిరి, సీతారాంపురం మండలాల్లోని లబ్ధిదారులకు నూతన పెన్షన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్రలో అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తాను అధికారంలోకి రాగానే రూ.3వేల పెన్షన్ అందిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకు కట్టుబడి విడతలవారీగా పెన్షన్ నగదును పెంచుతూ ప్రస్తుతం రూ.2,750 అందజేస్తున్నారని తెలిపారు. గతంలో గ్రామాల్లో ఎవరైనా చనిపోతేనే కొత్త వారికి పింఛన్లు మంజూరు చేసేవారని గుర్తుచేశారు. జగనన్న పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్‌ను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం పెన్షన్లను తొలగించారంటూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు గత ప్రభుత్వాల పాలనకు ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు తేడాను గమనించాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గంపై సంపూర్ణ అవగాహన తనకే ఉందని, నియోజకవర్గ అభివృద్ధి తమ వల్లే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను 2024 ఎన్నికల్లో తిరిగి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, ఈఓ నరసయ్య, ఉదయగిరి, సీతారాంపురం మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు అక్కి భాస్కర్‌రెడ్డి, చింతరెడ్డి సుబ్బారెడ్డి, సీతారామపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి, కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, ఉపసర్పంచ్ ముర్తూజాహుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి యస్దాని, సర్పంచ్‌లు గౌస్‌మొహిద్దీన్, కే వెంకటేశ్వర్‌రెడ్డి, కే శ్యామలాకృష్ణారెడ్డి, నాయకులు గోగుల వెంగళరెడ్డి, ఖిల్జీసలీం, మూలే వీరారెడ్డి, అక్కుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాటతప్పని మహరాజు సీఎం వైఎస్ జగన్

దుత్తలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తూ ప్రజల్లో మాటతప్పని మహారాజుగా నిలిచిపోయారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నేత శాంతికుమారి, వరికుంటపాడు జెడ్పీటీసీ రావెల నాగేంద్ర, దుత్తలూరు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామపల్లి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మర్రిపాడు: మండలంలో పింఛన్ల పంపిణీని పండగలా నిర్వహించారు. వలంటీర్లు వేకువజామునే లబ్ధిదారుల ఇళ్లకు చేరుకుని పింఛన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం జనవరి నుంచి పింఛన్‌ను రూ.2750కు పెంచింది. పెంచిన పింఛన్ నగదు అందుకున్న లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బూదవాడ సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ముటుకుంద సిద్దారెడ్డి వలంటీర్లతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

పింఛన్ కానుక పెంపుతో వెల్లివిరిసిన ఆనందం

ఆత్మకూరురూరల్: ప్రభుత్వం పింఛన్ కానుకను రూ.2,750కు పెంచడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివెరిసింది. ఇప్పటి వరకు రూ.2,500 పింఛన్ కానుక అందుకున్న లబ్ధిదారులకు వలంటీర్లు పెంచిన మొత్తాన్ని అందజేయడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మండలంలో గతంలో 4,990 పింఛన్లు ఉండగా, కొత్తగా మరో 145 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. మొత్తం రూ.1.36 కోట్ల పింఛన్ నగదును సచివాలయాల వారీగా వలంటీర్ల ద్వారా ఆదివారం వేకువజాము నుంచే పంపిణీని ప్రారంభించారు. మహిమలూరు, బోయలచిరివెళ్ల, వెన్నవాడ, గండ్లవీడు, నల్లపరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఉద్దాల పెంచలరావు, సర్పంచ్‌లు పట్టెడ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మాముడూరు నరసింహులు, దొడ్ల శ్రీదేవమ్మ,, తదితరుల చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు.

సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

చేజర్ల: ప్రభుత్వం పింఛన్ నగదును పెంచడంపై మండలంలోని మడపల్లిలో లబ్ధిదారులు సంబరాలు నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీటీసీ పూనూరు భారతి, సచివాలయ కన్వీనర్లు పూనూరు బాలగంగాధర్ రెడ్డి, గాడి ప్రసాద్‌రెడ్డి, లింగంగుంట వసంత, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అల్లూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండగలా నిర్వహించారు. అల్లూరులోని ఆర్టీఆర్ కాలనీలో అల్లూరు-1 సచివాలయ కన్వీనర్లు బత్తల సుధాకర్, షేక్ జంషీర్ ఆధ్వర్యంలో పింఛన్ లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మేడా కృష్ణారెడ్డి, సామంతుల సురేష్‌రెడ్డి, దైవాదీనం, బత్తల సుధాకర్ ,శేషారెడ్డి, షేక్ బాబు, షేక్ రసూల్, సుధీర్‌రెడ్డి, మేడా మాధవ్,షేక్ జంషీర్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై ఆందోళన వద్దు

ఆత్మకూరు: ప్రభుత్వ నిర్ణయం మేరకు అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నామని, లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్‌బాబు అన్నారు. మున్సిపల్ పరిధిలో పింఛన్ల పంపిణీని ఆయన పర్యవేక్షించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 3,670 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పట్టణానికి చెందిన పలువురు పింఛన్ లబ్ధిదారులకు అర్హత విషయమై నోటీసులు అందాయని తెలిపారు. అందులో 160 మంది సహేతుకమైన కారణాలను చూపి సంబంధిత పత్రాలు అందజేయడంతో పింఛన్లను పునరుద్ధరించామని వివరించారు. అర్హులైన లబ్ధిదారులు సంబంధిత పత్రాలను అందజేయాలని కోరారు.



అల్లూరు: కేక్ కట్ చేసి పింఛన్ లబ్ధిదారులకు పెంచిన నగదు అందజేస్తున్న నాయకులు



చేజర్ల: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు



ఆత్మకూరురూరల్: మహిమలూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ



మర్రిపాడు: వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్దారెడ్డి



ఆత్మకూరు: నోటీసు సవరింపు అనంతరం పింఛన్ అందుకుంటున్న నవాజ్‌సాహెబ్

పింఛన్ కానుకతో ఆర్థిక భరోసా

కావలి: వైఎస్సార్ పింఛన్ కానుకతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని లబ్ధిదారులకు పెరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక, కొత్త పింఛన్లను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఉదయాన్నే 6 గంటలకు ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పెరిగిన మొత్తాన్ని అందజేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, మాలి, గుడ్లూరు మాల్యాద్రి, అమరా వేదగిరి, మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ ఉద్యోగుల, వలంటీర్ల పాల్గొన్నారు.



కావలి: పెరిగిన పింఛన్ నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

నేడు ఎమ్మెల్యే మేకపాటి పర్యటన

కలిగిరి: ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కలిగిరిలో సోమవారం పర్యటించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. మండలాధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

వింజమూరు: మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ వారోత్సవాలను సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ప్రసన్న ఆదివారం తెలిపారు. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వింజమూరు, కొండాపురం మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేస్తారని వరించారు. మండలాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

సెబ్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా అశోక్‌కుమార్



కలిగిరి: కలిగిరిలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) స్టేషన్ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా బీ అశోక్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిగిరి, కొండాపురం, వింజమూరు, వరికుంటపాడు మండలాల పరిధిలో అక్రమ మద్యం, గంజాయి విక్రయాలు, ఇసుక రవాణా, పేకాట, కోడిపందేలు వంటి జూదాలు నిర్వహిస్తుంటే 94409 02523, 14500(టోల్‌ఫ్రీ) నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. సెబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ ప్రభాకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వింజమూరు: పట్టణంలోని ఫిలడెల్ఫియా చర్చిలో రూతమ్మ జ్ఞాపకార్థంగా ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విశ్రాంత డీఎంహెచ్‌ఓ మాసిలామణి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యదేవ్, నిర్మలాదేవి, ప్రశాంత్, డేవిడ్, ఐజాక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కావలి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, మన్నెమాల



ఉదయగిరి: ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆత్మకూరు నేతలు



సంగంలో కేక్ కట్ చేస్తున్న పోలీసులు



అల్లూరులోని మస్జీద్ సెంటర్‌లో..



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చేజర్ల నాయకులు

కావలి: పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. శనివారం అర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ సంబరాలు నిర్వహించారు. ట్రంక్‌రోడ్డులోని పొట్టిశ్రీరాములు విగ్రహ కూడలిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద కోలాహలం నెలకొంది. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్దఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కావలి ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ వినూత్నంగా ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిని తీసుకొచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి, కలెక్టర్, ఎస్పీను కలిసిన ఎమ్మెల్యే

నెల్లూరులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ఎస్పీ సీహెచ్ విజయారావును ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బిట్రగుంట: బోగోలు మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ అర్ధరాత్రి నుంచే యువకులు సంబరాలు చేశారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కప్పరాళ్ళతిప్పలోని బ్రాడెన్‌పేట చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిలకూట క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు క్షేత్రవాసి ప్రసన్న వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముంగమూరు కూడలిలోని హెచ్ఐవీ పాజిటివ్ బాధితుల ఆదరణ కేంద్రలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అల్లూరు: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అల్లూరులోని మస్జీద్ సెంటర్‌లో మైనార్టీ నాయకుడు షేక్ ఉస్మాన్‌షరీఫ్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి, కరేటి దైవాదీనం, సామంతుల సురేష్‌రెడ్డి, యామాల మల్లికార్జున, నిమ్మల భాస్కర్, నిమ్మల మనోహర్, బత్తల సుధ, సుధీర్ రెడ్డి, షేక్ బాబు,షేక్ రసూల్, షేక్ మాబాషా, షేక్ ఇస్మాయిల్, జాంబి, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంబరాలు

ఆత్మకూరు: పట్టణంలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. అర్ధరాత్రి వేళ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ యువత కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నెల్లూరులోని నివాసంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీఓ సాధు కరుణకుమారి, వైకేపీ అధికారులు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీనాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బాలఅంకయ్య, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, జమ్రు, సురేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. యువత కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని నివాసంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చేజర్ల: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. నెల్లూరులోని నివాసంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు షేక్ సిరాజుద్దీన్, చేజర్ల సొసైటీ అధ్యక్షుడు బీ వీరరాఘువరెడ్డి, నాయకులు షేక్ నజీర్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సంగం: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. యువత కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సంగంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సీఐ రవినాయక్‌ను ఎస్సైలు, పోలీసు, 108 సిబ్బంది, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సందడే..సందడే

ఉదయగిరి: నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అర్ధరాత్రి వేళ యువత నూతన సంవత్సరానికి ఆహ్వానిస్తూ కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఉదయగిరిలోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత శాంతికుమారిని వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ట్యాంక్‌బండ్‌పై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. పట్టణ ముస్లిం నేతలు బ్యాండ్ మేళాలు, డీజేలతో ఊరేగింపుగా వచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

కొండాపురం: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

కలిగిరి: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. యువకులు, చిన్నారులు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. స్నేహితులు, బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులకు సహచర సిబ్బంది స్వీట్లు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. కాగా ఉదయగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరరెడ్డిని జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ మూలి రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులురెడ్డి, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వింజమూరు: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అర్ధరాత్రి వేళ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ బాణసంచా కాలుస్తూ, కేకులు కట్ చేస్తూ సందడి చేశారు. ఉదయగిరిలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఎంపీపీ మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి రాజారావు, స్థానిక నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ డ్రామాలను ఉపేక్షించం

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అధికారులపై రౌడీయిజం చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులపై దుష్ప్రచారానికి పాల్పడుతూ టీడీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలను ఉపేక్షించబోమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కావలిలో వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ టీడీపీ నాయకులు హద్దు మీరి ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇకపై అధికారులపై రౌడీయిజానికి పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావలి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఏదోక రకంగా ప్రచారంలో ఉండాలని విచిత్రమైన విన్యాసాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు హర్షించరన్నారు. జిత్తుల మారి నక్క బుద్ధులు కలిగిన ఓ నాయకుడు లేనిపోనివి చెబుతున్నాడని, చంద్రబాబు వాటిని నిజమని నమ్ముతున్నాడని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నుంచి ప్రజల ప్రజల దృష్టిని మళ్లించేందుకు, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి టీడీపీ నాయకులు నిత్యం కుట్రలు పన్నుతున్నారన్నారు. కుట్రలతో చంద్రబాబు రాజకీయంగా ఎదిగాడని, వాటినే టీడీపీ నాయకులు నమ్ముకున్నారని, వారికి ప్రజలపై నమ్మకం లేదన్నారు. ప్రజలు వద్దకు వెళ్లకుండా కుట్రలతో ఎదగాలనే వారి కలలు కలలుగానే మిగిలిపోతాయన్నారు. ప్రజల మధ్యన ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వైఎస్సార్‌సీపీ నాయకులకే వారు బ్రహ్మరథం పడుతారన్నారు. పార్టీ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కోడూరు సాధిక్‌కుమార్‌రెడ్డి, కుందుర్తి కామయ్య పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు



ముస్తాబైన చెన్నకేశవస్వామి దేవస్థానం

వింజమూరు: మండలంలోని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నల్లగొండ్లలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి సోమవారం వేకువన 3 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. ఆదివారం రాత్రి గ్రామంలోని శ్రీవారు, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పూలతో ప్రత్యేకంగా అలంకరించి కొండపైకి చేర్చారు. వింజమూరులోని చెన్నకేశవస్వామి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైష్ణవ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు.

హోరాహోరీగా జగనన్న క్రికెట్ పోటీలు

కావలి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజవర్గ స్థాయిలో ప్రారంభించిన వైఎస్ జగనన్న క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి రౌండ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. తుమ్మలపెంటరోడ్డులోని జెడ్పీహైస్కూల్లో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌లో విపుల్ లెవన్స్, పాతబిట్రగుంట లెవెన్స్ జట్లు ఆదివారం తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచిన విపుల్ లెవన్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన పాతబిట్రగుంట లెవన్స్ 13 ఓవర్లలో 98 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ దిగిన విపుల్స్ లెవన్స్ 13 ఓవర్లకు 102 పరుగులు చేసి విజయం సాధించింది. విపుల్స్ లెవన్స్ జట్టులో రాజేష్‌రెడ్డి 45 పరుగులు సాధించి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కించుకున్నాడు.